నమస్తే తెలంగాణ
నిజామాబాద్, సోమవారం 28 ఏప్రిల్ 2025
MONDAY APRIL 28, 2025

# 'ఎల్కతుర్తి'కి తరలిన గులాబీ దండు

- బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలిన నాయకులు, కార్యకర్తలు
- గ్రామాల్లో బీఆర్‌ఎస్ జెండాల ఆవిష్కరణ



కోటగిరి నుంచి బహిరంగ సభకు తరలుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



ఆర్మూర్‌లో వాహన ర్యాలీతో బయల్దేరిన బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి



మోస్రా నుంచి..

బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తితో ఆదివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు జిల్లావ్యాప్తంగా ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకొని, స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో తరలివెళ్లారు. అంతకుముందు గ్రామాల్లో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించిన అనంతరం కలిసికట్టుగా సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా గ్రామాల్లో గులాబీ జెండాలతో పండుగ వాతావరణం ఏర్పడింది. జిల్లాకేంద్రం నుంచి తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులకు అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా సౌకర్యాలు కల్పించారు. తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, భోజన ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన బీఆర్‌ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

– నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఏప్రిల్ 27



డిచ్‌పల్లి నుంచి..



జక్రాన్‌పల్లి నుంచి..



ధర్పల్లి నుంచి..



సిరికొండలో బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



ఇందల్వాయి నుంచి..



రుద్రూర్ నుంచి..



పోతంగల్ నుంచి..



చందూర్‌లో బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



వేల్పూర్ నుంచి సభకు బయల్దేరుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



మోర్తాడ్‌లో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



గుండారం గ్రామంలో బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు, కార్యకర్తలు




కమ్మర్‌పల్లిలో జెండాను ఎగురవేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భీమ్‌గల్ మండలంలోని చేంగల్‌లో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేస్తున్న నాయకులు



ఎల్కతుర్తిలోని బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ వేదిక వద్ద బోధన్ పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు



బోధన్ మండలం నుంచి సభకు వెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నవీపేటలో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



రెంజల్ నుంచి సభకు తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



నందిపేట్ నుంచి తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఆలూర్‌లో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేసిన నాయకులు



ముప్కాల్‌లో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తున్న నాయకులు

## యూనివర్సిటీలో పురుడు పోసుకున్న భారత రాష్ట్ర సమితి విద్యాసంఘం



భారత రాష్ట్ర సమితి విద్యా సంఘం నూతన కార్యవర్గం

డిచ్‌పల్లి, ఏప్రిల్ 27 : తెలంగాణ యూనివర్సిటీలో బీఆర్‌ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి విద్యా సంఘాన్ని ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. యూనివర్సిటీ కమిటీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో అనేక గురుకులాలు ఏర్పాటు చేసి, విద్యార్థుల సంక్షేమం కోసం కృషిచేశారన్నారు. యూనివర్సిటీలో చాలా సమస్యలు ఉన్నాయని, ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ అలాగే ఉండిపోయిందన్నారు. కార్యక్రమంలో శ్రీను రాథోడ్, రామ్, హరిబాబు, సందీప్‌కుమార్, శ్రీకాంత్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## 'పహల్గాం' మృతులకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 27 : జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల కాల్పుల్లో మృతిచెందిన వారికి బీసీ సంఘం నాయకులు ఆదివారం నివాళులర్పించారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో నాయకులు నరాల సుధాకర్, దేవేందర్, శంకర్, రవీందర్, రాజశేఖర్, బసవరాజ్, శ్రీనివాస్, భూమన్న, శివ పాల్గొన్నారు.

### సిరికొండలో బైక్ ర్యాలీ

సిరికొండ, ఏప్రిల్ 27 : సిరికొండ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కిరాణా దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు మారుతి, సలహాదారులు రాజు, శ్రీనివాస్, శ్రీకాంత్, నాయకులు బాబూరావు, అజయ్‌కుమార్, నవీన్, కిరణ్ పాల్గొన్నారు.

## ఏండ్ల క్రితం తప్పిపోయిన ఇద్దరిని.. కుటుంబ సభ్యులకు అప్పగింత

శక్కర్‌నగర్, ఏప్రిల్ 27: సుమారు నాలుగేండ్ల నుంచి మతిస్థిమితం లేక ఖమ్మంలోని ఆనం ఫౌండేషన్‌లో ఉంటున్న జిల్లాకు చెందిన ఇద్దరిని ఆదివారం ఆ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, జనార్దన్ బాధితుల కుటుంట సభ్యులకు అప్పగించారు. బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి ప్రాంతానికి చెందిన అబ్దుల్ అజీం గతంలో బోధన్‌లో పలువురిపై దాడులకు పాల్పడడంతో పాటు, వివాదాస్పదుడిగా కొనసాగేవాడు. అతను సుమారు నాలుగేండ్ల క్రితం మతిస్థిమితం సరిగా లేక తప్పిపోయి కుటుంబానికి దూరమయ్యాడు. సదరు వ్యక్తి ఖమ్మంలోని కారేపల్లి వద్ద పబ్లిక్‌పై దాడి చేయడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మానసిక స్థితి బాగాలేదని గుర్తించి ఖమ్మంలోని ఆనం ఫౌండేషన్‌కు అప్పగించారు. సదరు వ్యక్తి మానసికంగా కొంత కుదుటడి తాను బోధన్‌కు చెందిన వ్యక్తినని చెప్పడంతో ఫౌండేషన్ ప్రతినిధులు బోధన్‌కు తెచ్చి సోదరుడు నయీంకు పోలీసుల సమక్షంలో అప్పగించారు. 15 ఏండ్ల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయిన కోటగిరి మండలం ఎత్తొండకు చెందిన అనాల శ్రీనివాస రావును కూడా ఖమ్మం ఆనం ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం అతని కుటుంబీకులకు అప్పగించారు. తమ వద్దకు సుమారు నాలుగేండ్ల క్రితం వచ్చాడని, కుటుంబ సమాచారం చెప్పకపోవడంతో ఆశ్రయం కల్పించామని ఆనం ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, రావట్ల జనార్దన్ తెలిపారు. ఇటీవలే వివరాలు తెలియజేయడంతో శ్రీనివాస రావును అతని కుమారులు శ్రీకాంత్, హరికాంత్‌కు అప్పగించారు.

## విద్యుత్ షాక్‌తో చిన్నారి మృతి



వియాంకిత (ఫైల్)

మాక్లూర్, ఏప్రిల్ 27: మండలంలోని చిక్లీ గ్రామంలో ఆదివారం విషాదం చోటుచేసుకున్నది. విద్యుత్ షాక్‌తో ఐదేండ్ల చిన్నారి మృతిచెందింది. కూలర్ షాక్ కొట్టడంతో ఈ ఘటన చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..చిక్లీ గ్రామానికి చెందిన గడ్డం నవీన్, అర్చన దంపతులు బీడీ కంపెనీ నిర్వహిస్తున్నారు. ఆదివారం బీడీలు తీసుకోవడానికి తల్వేద గ్రామానికి వెళ్లారు. ఇంట్లో వారి పెద్ద కూతురు వియాంకిత, ఆమె నానమ్మ మాత్రమే ఉన్నారు. మధ్యాహ్నం ఇంటి పక్కనే ఆడుకుంటున్న వియాంకిత ఇంట్లోకి వచ్చి ఐరన్ కూలర్‌ను ముట్టుకోగా, విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. అదే సమయంలో ఇంటిపక్కనే పని చేస్తున్న ఓ మేస్త్రి వెంటనే బాలిక నానమ్మకు చెప్పగా..అప్పటికే వియాంకిత మృతిచెందింది. తమ కూతురు మరణ వార్త విన్న తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. చిన్నారి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## విజయవంతం చేయాలి

బోధన్, ఏప్రిల్ 27: పట్టణంలో ఈ నెల 30న నిర్వహించనున్న మహనీయుల జయంతి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పరిమి కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం బోధన్‌లోని రైస్ మిల్లర్స్ భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల కమిటీ నాయకులు నీరడి ఈశ్వర్, కొండ్ర వెంకటి, నీరడి రవికుమార్, సింగాడి పాండు, సూర్యకాంత్, దేవేందర్, కారం స్వామి, రాహుల్, సురేందర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


మోర్తాడ్, ఏప్రిల్ 27: బాలికల సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ జట్టుకు కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్‌కు చెందిన ముగ్గురు విద్యార్థినులు ఎంపికైనట్లు హాసాకొత్తూర్ ఉన్నత పాఠశాల పీడీ మాధురి తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపిన ఎనిమిదో తరగతికి చెందిన సంగీత, ప్రతిభ, అక్షర రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారని, ఈనెల 28నుంచి ఆదిలాబాద్‌లో నిర్వహించనున్న పోటీల్లో జిల్లాజట్టు తరఫున ఆడతారని తెలిపారు.

## 'ఎస్సారెస్పీ నల్లమట్టి రైతులు తీసుకెళ్లొచ్చు'

మోర్తాడ్, ఏప్రిల్ 27: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ రిజర్వాయర్ పూడిక నుంచి సిల్ట్ (నల్లమట్టి) మాత్రమే వ్యవసాయ అవసరాల కోసం రైతులు ఉచితంగా తీసుకోవడానికి అనుమతిని ఇస్తున్నట్లు ఎస్సారెస్పీ సూపరింటెండింగ్ ఇంజినీర్ శ్రీనివాసరావు గుప్తా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లమట్టిని రిజర్వాయర్ ఎర్త్‌బండ్‌పై నుంచి తీసుకెళ్లడం, ఎర్త్ బండ్ పరిధి, రోడ్డు, బ్రిడ్జి పరిధిలో 500 మీటర్ల లోపల తవ్వకం నిషేధమని పేర్కొన్నారు. రిజర్వాయర్‌లో మూడు అడుగుల లోతు వరకు మాత్రమే నల్లమట్టి తవ్వేందుకు అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు.



భీమ్‌గల్ మండలంలోని పల్లికొండలో ..



బోధన్‌లో..

భీమ్‌గల్ మండలంలోని పల్లికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1997–98 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఆపాఠశాలలో నిర్వహించారు. 27 ఏండ్ల తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి పూర్వ విద్యార్థులు సందడి చేశారు. సహపంక్తి భోజనం చేశారు. పూర్వ గురువులను సన్మానించారు. బోధన్ పట్టణంలోని శ్రీనివాస్ ట్యూటోరియల్ పాఠశాల 1991–92లో పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పట్టణంలోని న్యూ శ్రీనివాస పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయులకు సన్మానించారు. – భీమ్‌గల్/శక్కర్‌నగర్, ఏప్రిల్ 27

## నాలుగు బార్లకు 70 దరఖాస్తులు

- రేపు డ్రా ఆఫ్ లాట్స్ ద్వారా కేటాయింపు
- ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి వెల్లడి

వినాయక్‌నగర్, ఏప్రిల్ 27 : జిల్లాలో పునరుద్ధరించిన 2–బీ బార్ల కోసం మార్చిలో నోటిఫికేషన్ జారీ చేశారని ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 3 బార్లకు, ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలో ఒకబార్ కోసం మార్చి 30వ తేదీ నుంచి ఏప్రిల్ 26వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. నిజామాబాద్‌లోని మూడు బార్ల కోసం 56 దరఖాస్తులు, ఆర్మూర్ పట్టణంలోని ఒక బార్‌కు 14 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. ఈనెల 29న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లోని రూమ్ నంబర్ 3లో డ్రా ఆఫ్ లాట్స్ పద్ధతిలో కలెక్టర్ చేతుల మీదుగా బార్‌లను కేటాయించనున్నట్లు తెలిపారు.

## 'పది' విద్యార్థులకు ఉచిత శిక్షణ

రుద్రూర్, ఏప్రిల్ 27 : ఈ ఏడాది పదో తరగతిలో చేరే విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ తరగతులు నేటి నుంచి నిర్వహించనున్నట్లు రైడ్స్ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. ఉదయం 8.30 గంటలకు డీఈవో అశోక్‌కుమార్ హాజరై తరగతులను ప్రారంభిస్తారని తెలిపారు.

## ముగిసిన వేసవికాల బైబిల్ తరగతులు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 27 : మండలంలోని బర్ధిపూర్ గ్రామంలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో మూడు రోజులుగా కొనసాగిన వేసవికాల బైబిల్ తరగతులు ఆదివారం ముగిశాయి. ప్రెస్బిటర్ ఇన్‌చార్జి దినాకర్ ఆధ్వర్యంలో తరగతులు కొనసాగాయి. తరగతులకు హాజరైన సుమారు 80 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో దేవరాజ్, రాజు, ప్రతిమ, కృప పాల్గొన్నారు.

## రాజారాం స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

కంఠేశ్వర్, ఏప్రిల్ 27 : నగరంలోని రాజారాం స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా బి. వినయ్‌కుమార్ వ్యవహరించారు. అధ్యక్షుడిగా నజీరుద్దీన్, ఉపాధ్యక్షుడిగా సురేందర్, కార్యదర్శిగా ఈశ్వర్, కోశాధికారిగా బాయికాడ వెంకటేశ్, జాయింట్ సెక్రటరీగా శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి కార్యవర్గానికి నియామకపత్రాలను అందజేశారు.

## పద్మశాలీ 49వ తర్ప కార్యవర్గం..

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 27 : వినాయక్‌నగర్‌లోని పద్మజ్యోతి పద్మశాలీ సంఘం 49వ తర్ప ఎన్నికలు ఆదివారం సాయంత్రం నిర్వహించారు. అధ్యక్షుడిగా అంకం రాజేందర్, ప్రధానకార్యదర్శిగా గజం సుదర్శన్, కోశాధికారిగా సుప్పల వెంకటలక్ష్మణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ప్రముఖ న్యాయవాది తడక యాదగిరి వ్యవహరించి, కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.

## మేడే పోస్టర్ల ఆవిష్కరణ

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 27 : టీయూటీఐ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ సర్కిళ్లలో మున్సిపల్ డ్రైవర్లు, కార్మికులు 139వ మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు రవికిరణ్, రవి మాట్లాడుతూ.. పాలక వర్గాలు మున్సిపల్ కార్మికులను పొగుడుతున్నాయని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను నిలుపుదల చేయాలని, పని గంటల పెంపుదలను వ్యతిరేకిస్తూ జిల్లాలో మేడే జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 'మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి'

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 27 : చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కర్రెగుట్ట ప్రాంతంలో పోలీసు సైన్యాన్ని వెనక్కి రప్పించి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరిపాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర నాయకుల సంగం ఉమ్మడి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి రవీందర్ డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మావోయిస్టులు, పోలీసుల మధ్య ఆదివాసీ ప్రజలు నలిగిపోతున్నారన్నారు

## తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం సిటీ కన్వీనర్‌గా ప్రేమ్‌లాల్



ఖలీల్‌వాడి, ఏప్రిల్ 27 : తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం సిటీ కన్వీనర్‌గా ఉపాధ్యాయుడు, కవి, బానోత్ ప్రేమ్‌లాల్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కామిడి సతీశ్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు వారికి ఆదివారం నియామకపత్రం అందజేశారు.

## స్నేహసొసైటీ వార్షిక సాధారణ సభ

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 27 : జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ 33వ వార్షిక సాధారణ సభను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్ హాజరై మాట్లాడారు. నిజామాబాద్ చుట్టుపక్కల జిల్లాల్లో 33 ఏండ్లుగా దివ్యాంగులకు స్నేహసొసైటీ సేవలందిస్తూ తల్లి పాత్ర పోషిస్తున్నదన్నారు. జూలైలో పెర్ల్ సెలబ్రేషన్ నిర్వహించనున్నామని, ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. గౌరవఅతిథిగా హాజరైన డాక్టర్ సబితారాణి.. సొసైటీ ఉపాధ్యాయులను సన్మానించారు.

## గ్రంథాలయంలో కూలర్ల ఏర్పాటు

ధర్పల్లి, ఏప్రిల్ 27 : మండలకేంద్రంలోని గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కూలర్లను కాంగ్రెస్ నాయకులు ఆదివారం ప్రారంభించారు. ఇటీవల గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నందిరెడ్డి రాజారెడ్డి రూ.5 లక్షలతో నెల రోజుల్లోనే వైఫై, ఇతర సౌకర్యాలను కల్పించినట్లు వారు తెలిపారు. పాఠకులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్‌రాజ్, గ్రంథపాలకుడు కిషన్, నాయకులు పాల్గొన్నారు.

## నందిగుట్ట ప్రాంతంలో చెలరేగిన మంటలు

వినాయక్‌నగర్, ఏప్రిల్ 27 : నగర శివారులోని నాగారాం వద్ద ఉన్న నందిగుట్ట ప్రాంతంలో ఆదివారం సాయంత్రం మంటలు చెలరేగాయి. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పురాతన నంది ఆలయం వద్ద చుట్టు పక్కనచెట్లు, అటవీ ప్రాంతం, ఎండిన ఆకులు ఉండడంతో మంటలు భారీగా వ్యాపించాయి. స్థానికులు ఆందోళన చెంది, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు.

## పోలీసు బలగాల ఫుట్ పెట్రోలింగ్



ఫుట్ పెట్రోలింగ్‌లో పాల్గొన్న పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది

వినాయక్‌నగర్, ఏప్రిల్ 27 : నిజామాబాద్ సీపీ సాయిచైతన్య ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు నగరంలోని రెండో టౌన్ పోలీస్‌స్టేషన్ ఏరియాలో పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. న్యాల్‌కల్ రోడ్డు, శివాజీనగర్, బోయిగల్లీ, గాజుల్‌పేట్, బర్కత్‌పురలో నగర సీఐ శ్రీనివాస్‌రాజ్, ఎస్సై యాసిర్ అరాఫత్ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేపట్టారు. పాత రౌడీషీటర్ల కదలికలపై ఆరా తీయడంతో పాటు వారి ఇండ్లను తనిఖీ చేశారు. హెల్మెట్ ధరించని 40 మంది వాహనదారులకు జరిమానా విధించారు. ఎస్సై–2 హన్మాండ్లు, ఆర్ఎస్సై అజయ్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.